స్కూటరు నలందా హాస్టలు రోడ్డు మలుపు తిరిగింది.

"ఇల్లు తెలుసా? ఇంత నమ్మకంగా నడిపేస్తున్నావు - గుర్తు పట్టగలవా? అడిగింది బుద్ధి.

"తెలియదు. ఇదే మొదటిసారి గదా" అయినా గుర్తు పట్టగలను" చెప్పింది మనసు.

"అదెలాగా?" రెట్టించింది బుద్ధి

"నీకర్థంగాదులే. అలా చూస్తూ ఉండు" కవ్వించింది మనసు.

మాటల మధ్యనే రోడ్డుకు కుడివేపున.

"భలే వాడివయ్యా... శేఫాలికను కలుసుకొందామని వేలాది మైళ్ల ప్రయాణం చేసి వచ్చావు. శేఫాలిక అన్న పేరు చూసే మురిసిపోయావు. నువ్వు నాకు తెలియక పోవడం ఏమిటీ?! ఏమ్మాట అదీ? స్నేహాలంటే ప్రాణమంటావు - ఇదేనా స్నేహితులను గుర్తించే పద్ధతి? తాళం వేసి ఉంటే వెనక్కి తిరిగి వెళ్ళి పోవడమేనా?" ఆ మందారం గొంతులో అల్లరి... ఆర్తి...

ఎంత ఎత్తుగా ఉందీ ఆ మందారం! అంతగా పెరిగిన శేఫాలికను చూడటం అదే మొదటిసారి. బహుశా ప్రేమా నిమ్మ, మునగ, కొబ్బరి, అరటి, మోదుగ, కరివేప, రబ్బరు, సన్నజాజి, మల్లి, సంపెంగ, నందివర్ధనం, పారిజాతం ఎన్ని రకాల మొక్కలూ. ఏ ఒక్కటీ మరొక్కదానితో పోటీ పడకుండా, ఏ ఒక్కటీ మరొక్క దానికి పెరుగుదలకు అడ్డురాకుండా - దేని స్థానంలో అది. దేని స్వేచ్ఛ దానిది.

ముచ్చటనిపించింది. ఎంత చక్కని కుటుంబం! అన్నీ పలకరింపుగా నవ్విన భావన. మొక్కల వేపుగా నడిచాను.

"ఏ వచ్చాయ్... ఏవిటా నల్ల కళ్లద్దాలూ? మా పచ్చదనం ఆ గంతల కళ్లతో చూస్తే జీవితం... ఆటలు... పాటలు... స్నేహాలు... ఆశలు... నిరాశలు... ఆశయాలు... అవకాశవాదాలు... లేగ ప్రేమలు... రాగ ద్వేషాలు... కాలేజీ పాలిటిక్స్ - అన్నీ గుర్తొచ్చాయి.

అప్పటిదాకా ఈ నేరేడూ! పెద్దగా మారినట్టు లేదు. మనుషుల్లో అంటే పాతికేళ్లలో ఎన్నో మార్పులు వస్తాయిగానీ మొక్కలకు ఆ ప్రమాదం తక్కువగదా...

ఎక్కడ్నుంచో చిన్న పిల్ల ఏడుస్తోన్న ధ్వని ఎవరదీ?

ఓ పక్కన ఓ చిన్నారి సన్నజాజి వెక్కి వెక్కి పడుతోంది. అది చిన్నది... ఏడాదీ అందుకని భయపడతారేమోనని" వివరించాను.

"ఓ... మాకా భయం లేదు. మా ఇంటికి వచ్చే వాళ్లలో పువ్వుల్ని కొనే తరహా మనుషులు అత్యంత అరుదు' ధీమాగా చెప్పాయా గులాబీ బాలలు.

మెట్లెక్కి డాబా పైకి చేరాను.

అప్పటిదాకా ఒక్కటొక్కటిగా పలకరించిన చెట్లన్నీ పైనుంచి ఒక్క సారిగా కనిపించి పులకరింప జేసాను. మనస్సు కెమేరాతో చకచకా వాటన్నింటినీ ఫోటోలు తీసేసాను. జ్ఞాపకాల పొరల ఆల్బంలో జాగ్రత్తగా భద్రపరిచాను.

శేఫాలిక

దాసరి అమరేంద్ర

చెట్ల మధ్యన దాగి ఉన్న చిన్న డాబా ఇల్లు కనిపించింది. అదే 'శేఫాలిక' అయి ఉండాలని మనసుకు తోచింది. అప్రయత్నంగా బండిని ఇంటి ముందు ఆపాను. వరండా కటకటాలకు వేలాడదీసి ఉన్న బోర్డు - అదే శేఫాలిక అని నిర్ధారించింది.

ఆ ఇంటిని ఇంతకుముందే ఎన్నోమార్లు చూసిన భావన...

ఆప్తమిత్రుడినీ... చిరపరిచితుడ్నీ కలసిన అనుభూతి.

శేఫాలిక కూడా పలకరింపుగా నవ్వి ఆహ్వానించినట్లనిపించింది.

ఇళ్లూ చెట్లూ నవ్వగలవా? పలకరించగలవా?

గేటు తెరుచుకొని ప్రహరీ లోపలికి నడిచాను.

తలుపుకు తాళం.

ప్రాణం ఉసూరు మనిపించింది.

పోనీలే. మొన్ననే గదా తనను విజయవాడ సభలో కలుసుకొన్నదీ. ఎలానూ కాకినాడ వచ్చాగదా చూసి వెళితే బావుంటుందని రావడమే గానీ మాట్లాడు కోవలసినవన్నీ విజయవాడలోనే మాట్లాడేసు కోలేదూ...

అవునా? ఒట్టి పలకింపు కోసమేనా వచ్చిందీ? కాకినాడలో శేఫాలిక ఒక దర్శనీయ స్థలమనిగాదూ వచ్చిందీ?!

నిరాశపడబోతోన్న మనసుకు ఎలాగో సర్ది చెపుతూ వెనక్కి తిరిగాను.

'వెళ్లి పోతున్నావా?'

ఎవరా పిలిచిందీ?

చుట్టూ చూసాను.

అప్పుడు గమనించానా పచ్చని వనాన్ని

ఇంటి ముందంతా తీగలు... పొదలు... మొక్కలు...

ఆసక్తి పెరిగిపెరటి వేపుకు నడిచాను.

తులసికోట దాని వెనక ఓ మందార మహావృక్షం!

'వచ్చావా... ఎన్నాళ్ల నుంచీ నీ కోసం ఎదురు చూస్తున్నానో" అన్నదా మందారం.

'నా కోసమా... నేను నీకు తెలుసా?" వ్యంతో అడిగాను.

ఆప్యాయతలనూ ఎంకి పాటలనూ పెట్టి పోషించి ఉంటారు. మామూలు పెంపకంలో అంత అందంగా అంత ఏపుగా ఓ మందారం ఉండగలదా! ఈ 'మందారం' పేరునే తమ ఇంటికి పెట్టుకొన్నారు గదా 'శేఫాలిక' అనీ... ఎంతటి భావు కదా?

"అవును పాటలు తినే పెరిగాను. ప్రేమను తాగే పుష్పించాను" నా మనసులోని మాటను గ్రహించిన శేఫాలిక నిర్ధారించింది. దాని కళ్లల్లో ఎంత వెలుగో ఆ మాట చెపుతున్నప్పుడు!

ఎన్నో కబుర్లు. ఎన్నో యుగాల నుంచీ ఒకరినొకరు ఎరిగిన వాళ్లం లాగా ఎడతెగని ఊసులు. ఆ మందారపు నీడన వేసి ఉన్న వాలు కుర్చీలో కూర్చుని కొమ్మకొమ్మనూ పలకరించాను. రెమ్మరెమ్మనూ నిమిరాను.

'ఓ పువ్వు ఇవ్వనా?' అడిగింది మందారం.

"వద్దు. నేనేం చేసుకొంటాను? అయినా నిన్ను నువ్వు తృంచుకొని నాకు ఇస్తే నాకు బావుంటుందని ఎలా అనుకొన్నావూ?" నా గొంతులో నిష్ఠూరం.

నవ్వింది మందారం.

"మరి వెళ్లిరానా?" బయల్దేరడానికి సిద్ధపడ్డాను.

'వెళ్లి పోవడమేనా?"

ప్రశ్న అర్థంగాలేదు.

'వెళ్లడమూ అంటే... పోనీ వెళ్లి మళ్లా వస్తాలే..." నసిగాను.

అదిగాదోయ్ మొద్దబ్బాయ్. ఈ ఇంటి ఆవరణలో నేనొక్కదాన్నే ఉన్నాననుకొన్నావా? మాదో పెద్ద కుటుంబం... అవిగో అవన్నీ నువ్వొచ్చావనీ, నీతో మాట్లాడాలనీ ఎంత తహతహలాడుతున్నాయో చూడు. నీకోసం ఎదురు చూసేవాళ్ళను కనీసం గుర్తించనైనా గుర్తించకుండా 'వెళ్లొస్తాను' అనడానికి నీది గుండా రాతి బండా?

చుట్టూ చూసాను.

ఎన్ని రకాల మొక్కలవీ!!

గున్నమామిడి, వేప, నేరేడు, జామ, నీకేం బోధ పడుతుందీ?" కోప్పడింది వేపచెట్టు. వయసులో పెద్దదిగావును - మందలింపు పెద్ద వాళ్లందరి సహజ లక్షణం గదా.

నవ్వుతూ కళ్లజోడు తీసాను.

"అయ్యో.. బుతువుగాని బుతువయి పోయింది. రాకరాక వచ్చావు. పెడదామంటే ఒక్క పండైనా లేకపోయే" వాపోయింది జామ.

"మరేం పర్లేదు పెద్దమ్మా... నాకేమంత తినాలని పించడం లేదు" సముదాయించాను.

"చూడు బాబూ! అదిగో ఆ పక్క నున్న కొమ్మ మీద పండు ఎర్ర బారింది. కొంచెం నన్ను వంచి కోసుకొని తిను" అన్నది గున్నమామిడి

"వద్దు. పండుకోసి నీకు నొప్పి కలిగించడం నాకు ఇష్టం లేదు".

"ఏవిటా ఛాదస్తం! ఆ పండును కింద రాల్చటం నాకు క్షణంలో పని. కానీ అది కింద పడటమెందుకూ, చితికి పోవడమెందుకూ, మట్టి గొట్టుకోవడమెందుకూ - ఒక్క పండుకోసినంత మాత్రాన నేనేం అరిగిపోను గానీ కోసుకొని శుభ్రంగా తినవయ్యా" చనువుగా మందలించింది మామిడి.

కోసుకొన్నాను. కడుపు నిండింది. అంత రుచికరమైన ఫండును అంతవరకూ తినలేదనిపించింది.

"ఏం బాబూ బావున్నావా! గుర్తు పట్టావా? ఎక్కడుంటున్నావూ?" ప్రహరీగోడను ఆనుకొని ఉన్న నేరేడు పలకరించింది.

గుర్తు పట్టలేక పోయాను.

"... అవును మరి ఇప్పటి మాటా... పాతికేళ్లు అవలేదూ... హాస్టల్లో చదువు సాగడం లేదని రోజంతా ఇక్కడే చదువుకొనే వాడివి... ఇక్కడంతా మామిడి తోట ఉండేది... అన్ని మామిడి చెట్ల మధ్యనే నొక్కదాన్నే నేరేడును..." గుర్తు చేసింది.

అయిదేళ్ల ఇంజనీరింగ్ చదువు... హాస్టలు ఏడాదిన్నర కన్నా వయసులేనిది.

"ఏమ్మా! ఎందుకా ఏడుపూ.."

"ఎందుకా... అసలీ ఇంట్లో నా సంగతి పట్టించుకొనే వాళ్లెవరైనా ఉన్నారా? నేపుట్టిన మొదట్లో ఆరు నెలలూ ముద్దుగానే చూసారు. గత ఏడాది పాటుగా ఇంటిపట్టున ఉంటే గదా... ఏవో శతజయంతి సభలట... ఇవాళ కాకినాడ... రేపు విజయవాడ... మర్నాడు తిరుపతి... ఆపైన హైదరాబాదు... ఇంకా కావాలంటే ఢిల్లీ. మరి నేను మామిడీ జామల లాగా పెద్దదాన్ని గాదు గదా... వారాలకు వారాలు వదిలేసి వెళ్లిపోతే బెంగపుట్టదూ? ఏడుపు రాదూ? అసలు చూడు నేను ఎలా మట్టి గొట్టుకొని ఉన్నానో...' సన్నజాజి గొంతులోని ఏడుపు కట్టినా దిగులు మాత్రం పొంగిపొరలింది.

'అయ్యో పాపం' అనిపించింది. చుట్టూ చూసాను. నీళ్లు కనిపించాయి.

నీళ్లు పోసి ప్రతి ఆకునూ కడిగి తుడిచాను.

ఎంత సంతోషమో - కిలకిలా నవ్వింది.

వెళ్లొస్తానన్నాను. బుల్లి మొక్క బుంగ మూతి పెట్టింది.

నందివర్ధనం దగ్గరకు నడిచాను.

పరచిన తెల్ల తివాచీలా దాని చుట్టూ నేల మీద వలయాకారంలో పూలు. చెట్టు నిండా పచ్చని కలశంలో పొదిగిన వెండి బిళ్లల్లా పూలు. వాసనలేని నందివర్ధనానికి తోడుగా పక్కనే పరిమళాలు వెదజల్లుతోన్న పారిజాతం. చక్కని 'దోస్తీ' అనిపించింది.

అటుపక్కన చిన్న గులాబీ మడి.

నడిచాను. గులాబీలు కలవరపడుతున్నాయేమో ననిపించి...

"భయపడకండి. పువ్వులు కొయ్యను" అన్నాను.

"భయమా? కోయడమా?" కోరస్‌గా పలికాయవి.

"మిమ్మల్ని చూస్తోంటే ఎవరికైనా కోసి ముద్దు పెట్టుకోవాలనిపించదూ...

మొక్కలన్నిటికీ వీడ్కోలు పలికాను.

అవి కూడా గాలి తెరల సాయంతో తలలు ఊపి సంతోషం ప్రకటించాయి.

"వచ్చి వెళ్లానని చెపుతారు గదూ"

"ఆ అవసరం లేదు"

"ఎందుకనీ?"

"చెప్పకుండానే తనకు తెలిసిపోతుంది. మాలోని కొత్త కళను గుర్తుపట్టడం అందుకు కారణం ఊహించడం తనకు కష్టం గాదు"

అద్భుతమనిపించింది. ఇంత స్నేహాన్నీ ఆప్యాయతనూ పొందడం ఎంత అదృష్టం.

గేటు తెరిచాను. అన్యమనస్కంగా బయట కదుగుపెట్టాను.

"నాతో మాట్లాడకుండానే వెళ్లి పోతున్నావా? గేటు బయట రోడ్డు వారన రెండు మోదుగల మధ్యన అందంగా నిలిచి ఉన్న బూరుగ చెట్టు పలకరించింది.

'శేఫాలికను చూడటంతోనే నీ పని అయిపోయిందనుకోకు. కాలేజీ ఆవరణలోని ప్రతి అణువుతోనూ. నీకు పరిచయమే గదా... వెళ్లు... వెళ్లి. ఆ చెట్లనూ, భవనాలనూ, కాలి బాటలనూ పలకరించు. నువ్వొచ్చావన్న మాటను అప్పుడే గాలీ పిట్టలూ మోసుకువెళ్లి కాలేజీలో చాటి చెప్పేసాయి. హితవు చెప్పింది బూరుగ.

అవును... అయిదేళ్ల పాటు అన్నింటితోనూ అనుబంధం పెంచుకొని బ్రతికిన వాడిని. అన్నింటినీ పలకరించాలి. అసలందులో ఎన్ని ఉన్నాయో - ఎన్నికల గర్భంలో కలిసిపోయాయో!

ఏదో తెలియని భావావేశం. శేఫాలిక మీద. తెలియని అనురాగం. కాలేజీ ప్రాంగణం మీద తిరిగి విరిసిన మమతల వెల్లువ.

ఏమిటో ఈ అనురాగాల అంతర్యం! తెలిసీ తెలియనట్టనిపించింది.